దోమల నివారణకు చర్యలు

విశాలాంధ్ర-పెద్దదోర్నాల : జిల్లా కలెక్టర్ ఆదేశాల మేరకు జిల్లా మలేరియా అధికారి అల్లాడి జ్ఞానశ్రీ సోమవారం మండలంలోని అయినముక్కల, బొడెనాయక్ తండా, సుందరయ్య కాలనీలలో దోమల నివారణ కొరకు జరుగుతున్న డి. డి. టి. స్ప్రేను పరిశీలిం చటం జరిగినది. ఈ సందర్భంగాలో భాగంగా ప్రజలకు దోమల వలన వచ్చు వ్యాధులు, నివారణ చర్యలు గురించి వివరించటం జరిగింది. నీటి నిల్వలు లేకుండా చూసుకో వాలని, ప్రతి శుక్రవారం డ్రై డేను పాటించాలని, దోమ తెరలు వాడాలని దోమల వలన మలేరియా, డెంగు జ్వరాలు వస్తాయని, జ్వరము ఉన్నచో వెంటనే దగ్గరలో ఉన్న డాక్టర్‌ని సంప్రదించాలని తెలియజేశారు. ప్రజలందరూ సహకరిస్తేనే అంటూ వ్యాధులు అరికట్టా వచ్చునని తెలిపారు.

విశాలాంధ్ర ప్రకాశం జిల్లా

స్పందన ఫిర్యాదుల పరిష్కారానికి అధిక ప్రాధాన్యత : ఎస్పీ

విశాలాంధ్ర-ఒంగోలు : ప్రజల ఫిర్యాదులకు త్వరితగతిన పరిష్కారించుటకు సోమవారం జిల్లా పోలీస్ కార్యాలయంలో ఎస్పీ పోలీస్ స్పందన కార్యక్రమం నిర్వహించారు. ఈ కార్యక్రమంలో జిల్లా నలుమూలల నుండి వచ్చిన ఫిర్యాదు దారుల నుండి వ్రాత పూర్వక అర్జీలను స్వయంగా స్వీకరించి, వారితో ముఖా ముఖీ మాట్లాడి వారి సమస్యలను సమగ్రంగా అడిగి తెలుసుకుని, వాటిని చట్ట పరిధిలో విచారించి నిర్ణీత గడువులోపు పరిష్కరిస్తామని ఎస్పీ వారికి భరోసా కల్పించారు. పోలీస్ స్టేషన్ల అధికారులతో ఎస్పీ మాట్లాడి, ఆ ఫిర్యాదులపై అధిక ప్రాధాన్యతనిచ్చి చట్ట ప్రకారం విచారణ జరిపి త్వరితగతిన తగిన న్యాయం జరిగేలా చూడాలని పోలీస్ అధికారులను ఎస్పీ ఆదేశించారు.

వధూవరులను ఆశీర్వదించిన ఉగ్ర

విశాలాంధ్ర-పీసీపల్లి : మండలంలోని పెద్దయిర్లపాడు మాజీ సర్పంచ్ గోపిరెడ్డి నరసింహారెడ్డి చిన్న కుమారుడు మాల కొండారెడ్డి వివాహం అత్యంత వైభవంగా శనివారం జరిగింది. సోమవారం నూతన దంపతులైన మాలకొండారెడ్డి మౌనికలను మాజీ ఎమ్మెల్యే కనిగిరి తెలుగుదేశం పార్టీ ఇన్‌ఛార్జ్ ముక్కు ఉగ్ర నరసింహారెడ్డి వధూవరులకు శుభాకాంక్షలు తెలియజేసి నిండు మనసుతో అక్షింతలు వేసి ఆశీర్వదించారు. కుటుంబ సభ్యులతో కాసేపు సరదాగా గడిపారు. ఉగ్ర వెంట మండల తెలుగుదేశం పార్టీ ముఖ్య నాయకులు ఉన్నారు.

పాఠశాలను ఆకస్మికంగా తనిఖీ : ఎంఈఓ

విశాలాంధ్ర-కంభం : కంభం మండలంలోని జంగంగుంట్ల (ఏటిఆర్) ప్రాథమిక పాఠశాలను సోమవారం మండల విద్యాశాఖాధికారిబి.మాల్యాద్రి ఆకస్మికంగా తనిఖీ చేశారు. ఈ సందర్భంగా విద్యార్థుల సంఖ్య, హాజరు మరియు అభ్యసన సామర్థ్యాలను పరిశీలించారు. చతుర్విధ ప్రక్రియ లలో విద్యార్థుల గణిత సామర్థ్యాలను పరిశీలించారు. తరగతి వారీగా వర్క్ బుక్స్, నోట్ బుక్స్ పరిశీలించి సూచనలు చేశారు. ఈ సందర్భంగా ఎంఈఓ మాట్లాడుతూ టిఎల్ఎం వినియోగించి బోధించడం ద్వారా విద్యార్థులలో ప్రత్యేక నైపుణ్యాలను పెంపొందించవచ్చునీ, వినూత్న రీతిలో బోధన కార్యక్రమాలను చేపట్టాలని అన్నారు. అనంతరం మధ్యాహ్న భోజనాలు రుచి చూసి సంతృప్తిని వ్యక్తం చేశారు. రాగి జావ, గుడ్లు మరియు చిక్కీల నాణ్యత గడువు తేదీలను పరిశీలించారు. పాఠశాల ప్రధానోపాధ్యాయుడు ఎం.ఆంజనేయులు ఉపాధ్యాయిని రాజ్యలక్ష్మి, సిఆర్‌ఎంటి రవీంద్ర నాయక్ పాల్గొన్నారు.

ఆయుష్మాన్ భారత్ హెల్త్ కార్డులు అందజేత

విశాలాంధ్ర-కనిగిరి : దేశంలో ఆర్థికంగా వెనుకబడిన నిరుపేద ప్రజలకు నాణ్యమైన వైద్య సేవలు అందించే లక్ష్యంతో కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు ప్రధానమంత్రి జన ఆరోగ్య యువజన పథకం ప్రవేశ పెట్టడం జరిగిందని కనిగిరి మున్సిపల్ చైర్మన్ అబ్దుల్ గఫార్ అన్నారు. సోమవారం కనిగిరి మున్సిపాలిటీ పరిధిలోని ఏడవ సచివాలయం కాశిరెడ్డి కాలనిలో ఆయు ష్మాన్ భారత్ హెల్త్ కార్డు పంపిణీ చేశారు. ఆయుష్మాన్ భారత్ హెల్త్ కార్డు ద్వారా ప్రతి ఏటా ఒక్కో కుటుంబానికి 5 లక్షల వరకు ఉచిత వైద్యం అందించడం జరుగుతుందన్నారు. ఈ పథకము ద్వారా నిర్దేశిత జాబితాలో ఉన్నటువంటి ఆసుపత్రులల్లో పేదలకు నాణ్యమైన ఆరోగ్య సేవలో అందించడం జరుగుతుందన్నారు. దేశంలో ప్రభుత్వ/ప్రైవేట్ ఆసుపత్రులల్లో లబ్దిదారులకు ఉచితంగా నాణ్యమైన వైద్య సేవలు అందించడం జరుగుతుందన్నారు. సచివాలయం అడ్మిన్ సునీల్ కుమార్ హెల్త్ సెక్రటరీ లక్ష్మి వార్డు వాలంటీర్స్ ప్రజలు పాల్గొన్నారు.

భక్తి శ్రద్ధలతో శివాలయంలో కోటి సోమవారం

విశాలాంధ్ర-కొమరోలు : మండలంలోని పోలేరమ్మ అమ్మ వారి దేవస్థానం పక్కన శివాలయంలో కార్తీక మాసంలో అధ్యాత్మికత వెల్లివిరుస్తుంది. సోమవారం కోటి సోమవారం సందర్భంగా కొమరోలు మండలంలోని పోలేరమ్మ అమ్మ వారి దేవస్థానం పక్కన శివాలయంలో కొమరోలు మండల పరిధిలోని పెద్ద ఎత్తున భక్తులు ఆలయంకు చేరుకొని ప్రత్యేక పూజలు చేశారు. భక్తులకు గురుస్వాముల ఆధ్వర్యంలో తీర్థ ప్రసాదాలు అందజేశారు.

గ్రంథాలయ వారోత్సవాలు ముగింపు



విశాలాంధ్ర-వెలిగండ్ల : గ్రంథాలయాలకు విద్యార్థులు వెళ్లడం ప్రతిరోజు అలవాటు చేసుకోవాలని మండల విద్యాశాఖ అధికారులు ఎంఈఓ 1 దాసు ప్రసాద్ ఎంఈఓ 2 గాయం రామిరెడ్డి అన్నారు. సోమవారం మండలంలోని కస్తూర్బా గాంధీ పాఠశాలలో గ్రంథాలయ వారోత్సవాల ముగింపు ప్రధానోపాధ్యాయులు శ్రీ రామ సుశీల అధ్యక్షతన నిర్వహించారు ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ విద్యార్థి విద్యార్థులు ప్రతిరోజు గ్రంథాలయానికి వెళ్లడం ద్వారా అక్కడ ఉన్న పుస్తకాలను చదివినప్పుడు విజ్ఞానాన్ని పెంపొందించుకోవచ్చని అన్నారు. గ్రంథపాలకుడు ఆళ్ల భాస్కర్ మాట్లాడుతూ ఈనెల 14 నుండి రోజుకొక పాఠశాల నందు కిస్సు వ్యాచారచన పోటీలు ఆటల పోటీలు నిర్వహించడం జరిగిందని గెలుపొందిన విజేతలకు బహుమతులు అందించడం జరిగిందని ఈ క్రమంలో అతిథులను సాల్వాతో సత్కరించారు. అనంతరం విద్యార్థిని విద్యార్థులకు స్వీట్లు పంపిణీ చేశారు. ఈ కార్యక్రమంలో నియోజకవర్గ బీసీ సెల్ అధ్యక్షులు కసునూరి మౌలాలి, ఉపాధ్యాయిని ఉపాధ్యాయులు విద్యార్థులు పాల్గొన్నారు.

శివాలయంలో ప్రత్యేక పూజలు

విశాలాంధ్ర-పెద్దదోర్నాల : శివునికి అత్యంత ప్రీతికర మాసమైన ఈ కార్తీక మాసంలో మొదటి సోమవారం కావడంతో మండలంలోని శివాలయాలు భక్తులతో శివ నామ స్మరణతో మారుమోగాయి. మండల కేంద్రమైన దోర్నాలోని శ్రీ పార్వతి చంద్రమల్లేశ్వర స్వామి ఆలయంలో పూజారి మణిశర్మ ఆధ్వర్యంలో ఆలయంలో ప్రత్యేక పూజలు నిర్వహించారు. వేకువ జాముల నుండి స్వామివారికి నిర్వహించారు. రుద్ర హోమం, హోమాలు నిర్వహిం చారు. భక్తులు అధిక సంఖ్యలో పాల్గొని స్వామివారి తీర్థప్రసాదాలు స్వీకరించారు. వేకువ జామునే మహిళలు కార్తీకదీపలు వెలిగించారు. భక్తులు వేకువజాము నుండి ఆలయాలకు వచ్చి కార్తీకదీపం వెలిగించి స్వామి గారికి ప్రత్యేక అభిషేకాలు నిర్వహించి ప్రత్యేక పూజలు నిర్వహించారు.

భూ కుంభకోణంలో ఎవరున్నా వదిలేదే లేదు

- 200 మంది భూ కబ్జాదారులు పరారీలో ఉన్నారు
- ప్రజలకు మంచి చేయాలని చూస్తుంటే మీడియా అడ్డుపడుతుంది
- ఎవరిని క్షమించినా ఆ ఇద్దరిని వదిలేది లేదు
- టీడీపీ ప్రతిదీ రాజకీయం చేస్తుంది
- నేడు సాధికారిక బస్సు యాత్రను జయప్రదం చేయండి
- మాజీ మంత్రి ఎమ్మెల్యే బాలినేని

విశాలాంధ్ర-ఒంగోలు : రాష్ట్రంలో ఎక్కడా లేని విధంగా భూ కబ్జాలపై సిట్ వేయించామని, భూకబ్జాలకు పాల్పడిన వారిని ఎవర్నీ వదిలి లేదని, ఈపాటికి 200 మంది భూ కబ్జాదారులు పరారీలో ఉన్నారని మాజీ మంత్రి, బాలినేని శ్రీనివాసరెడ్డి అన్నారు. బాలినేని తన స్వగృహంలో సోమవారం మీడియా సమావేశం ఏర్పాటు చేశారు. ఈ సందర్భంగా బాలినేని మాట్లాడుతూ తాను ఏమి మాట్లాడినా రాజకీయం చేస్తున్నారని, మీడియా బ్రీడ్ గురించి కథనాలు రాస్తుందని, ప్రజలకు మంచి చేయాలని చూస్తుంటే బాలినేని ఆగ్రహం వ్యక్తం చేశారు. భూకబ్జాదారులు ఎంతటి వారైనా వదిలేది లేదన్నారు. ఒంగోలు నగర మేయర్ నేను సమర్థించలేదన్నారు. అలాగని రైతులను సమర్థించలేదన్నారు. భూ అక్రమణాలపై మేయర్ పై ఆరోపణలు వచ్చిన నేపథ్యంలో ఆ భూములకు సంబంధించి ఏ రైతులు ఫిర్యాదు చేయని కారణంగా, ఆ భూములను ప్రభుత్వంలో కలుపుతానని మాత్రమే నేను అన్నాను అన్నారు. కానీ మీడియా దానిని వక్రీకరించిందన్నారు. రైతుల భూములను రైతులు తమ వేనని నిరూపించుకోవాలని అన్నట్లు రాశారన్నారు. కానీ నేను అలా అనలేదన్నారు. ఆ తర్వాత రైతులు కలెక్టర్కు ఎస్పీకి ఫిర్యాదు చేశారన్నారు. అధికారులు ఆ భూములు రైతుల వేనని తేల్చారన్నారు. దీనివల్ల రైతులకు న్యాయం జరిగిందన్నారు. టిడిపి వాళ్లు తలపై బురద చలెందుకు చూస్తున్నారన్నారు. క్రికెట్ వరల్డ్ కప్ తన సొంత నిధులతో బిగ్ స్క్రీన్ పై ఒంగోలు ప్రజలు తిలకించేందుకు ఏర్పాట్లు చేస్తే దానిని రాజకీయం చేశారన్నారు. ఆంధ్ర క్రికెట్ అసోసియేషన్ వాళ్ల నిధులు ఇచ్చారని వాటి ద్వారా తాను బిగ్ స్క్రీన్లు ఏర్పాటు చేశానని తప్పుడు ప్రచారం చేశారన్నారు. తన సొంత డబ్బులతో ప్రచారం చేసుకోవడం కూడా తప్పు అని ప్రశ్నించారు. పసుపు రంగు దుస్తులు వేసుకున్న ఆస్ట్రేలియా, ఇండియా క్రీడాకారులను ఓడించిందని సంబరాలు చేసుకుంటున్నారని ధ్వజమెత్తారు. భూ కుంభకోణాలలో ప్రభుదాసును వదిలేది లేదన్నారు. అతనిపై చాలా కేసులు ఉన్నాయన్నారు. ఎక్కడ ఉన్నా తీసుకువచ్చి జైలుకు పంపిస్తామన్నారు. తాను ఉప్పు కారం తింటున్నానని, ఎవరిని క్షమించినా ఆ ఇద్దరిని వదిలే ప్రసక్తే లేదన్నారు. ఆ ఇద్దరి ఎవరో త్వరలో వెల్లడిస్తానన్నారు.

సామాజిక సాధికారత బస్సు యాత్రను జయప్రదం చేయండి

మంగళవారం ఒంగోలులో జరిగే సామాజిక సాధికారత బస్సు యాత్రను జయప్రదం చేయాలని బాలినేని పిలుపునిచ్చారు. బస్సు యాత్ర మధ్యాహ్నం మూడు గంటలకు ఒంగోలు కర్నూలు రోడ్డు ఫ్లై ఓవర్ నుండి బాపూజీ మార్కెట్ కాంప్లెక్స్ వరకు సాగుతుందన్నారు. అనంతరం అక్కడ బహిరంగ సభ నిర్వహిస్తామన్నారు. జిల్లాకు చెందిన మంత్రులతో పాటు రాష్ట్రంలోని పలువురు మంత్రులు ఎమ్మెల్యేలు, ప్రజా ప్రతినిధులు కార్యకర్తలు పెద్ద ఎత్తున పాల్గొంటామన్నారు. ఎస్సీ ఎస్టీ బీసీ మైనార్టీలకు సంబంధించిన రెండు సకటాలను ఏర్పాటు చేస్తున్నామన్నారు. కార్యక్రమానికి సంబంధించిన పోస్టర్‌ను విడుదల చేశారు. వైసీపీ నాయకులు పాల్గొన్నారు.

కులగణన వేగవంతం

విశాలాంధ్ర-వెలిగండ్ల : కులగణన త్వరగా పూర్తి చేయాలని ఎంపీడీవో తాతపూడి సుకుమార్, ఎమ్మార్వో ఎన్ వాసు అన్నారు. సోమవారం మండలంలోని వెలిగండ్ల ప్రజా పరిషత్ కార్యాలయంలో పంచాయతీ కార్యదర్శులు, వీఆర్వోలు, సచివాలయ సిబ్బంది వాలంటీర్లతో కులగణనపై సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ కులగలనా 26వ తేదీ నుండి ప్రారంభం అవుతుందని ప్రతి ఇంటికి సర్వే ప్రతినిధులు వస్తారని కుటుంబంలోని యజమానులు ఉండి సర్వే పూర్తయ్యే విధంగా సహకరించాలని కోరారు. ఈ సర్వే ప్రభుత్వం అత్యంత ప్రతిష్టా త్మకంగా నిర్వహిస్తుందని తెలిపారు. ఈ కార్యక్రమంలో పంచాయతీ కార్యదర్శులు, సచివాలయ సిబ్బంది వాలంటరీలు వీఆర్వోలు తదితరులు పాల్గొన్నారు.

ప్రజల సంక్షేమమే ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వ లక్ష్యం

విశాలాంధ్ర-తాళ్లూరు : ప్రజల సంక్షేమమే ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వ లక్ష్యమని ఈ బాటలోనే ఆంధ్రప్రదేశ్ ముఖ్యమంత్రి వైయస్ జగన్మోహన్ రెడ్డి నడుస్తున్నారని అందుకే ఆంధ్ర ప్రదేశ్‌కి జగన్మోహన్‌రెడ్డి అవసరం ఎంతైనా ఉందని దర్శి శాసనసభ్యులు డాక్టర్ మద్దిశెట్టి వేణుగోపాల్ సోదరులు తాళ్లూరు మండల వైసీపీ ఇన్చార్జ్ మద్దిశెట్టి రవీంద్ర అన్నారు. మండలంలోని వెలుగు వారి పాలెం గ్రామంలో సోమవారం ఆంధ్రప్రదేశ్‌కి జగనే ఎందుకంటే కార్యక్రమంలో ముఖ్య అతిథిగా పాల్గొన్నారు. గ్రామ మహిళలు, వైసీపీ నాయ కులు డప్పు వాయిద్యాలతో, పూలు చల్లుతూ గ్రామంలోనికి సాదరంగా ఆహ్వానిం చారు. అనంతరం ఇంటింటికి జరుగుతూ సంక్షేమ పథకాల అమలవుతున్న తీరును పరిశీలించారు. సంక్షేమ పథకాలు అమలు అవుతున్నాయా, లేవా అని ప్రజలను అడిగి తెలుసు కున్నారు. ఈ సందర్భంగా గ్రామ సర్పంచ్ ముచ్చుమారి కోటేశ్వరమ్మ అధ్యక్షతన సచివాలయం వద్ద గ్రామంలో సంక్షేమ పథకాలకు ప్రభుత్వం ఎంత వెచ్చించిందో దాని లోగోను ప్రారంభించారు. అనంతరం సచివాల యం వద్ద ప్రత్యేక సభను ఏర్పాటు చేశారు. జడ్పిటిసి మారం వెంకటరెడ్డి మాట్లాడుతూ సంక్షేమ పథకాల అమలులో దేశంలోనే జగన్మో హన్ రెడ్డి నెంబర్ వన్ స్థానంలో ఉన్నారన్నారు. మండల ఉపాధ్యక్షులు ఐ వెంకటేశ్వరరెడ్డి, మంచాల ప్రియాంక నాగార్జునరెడ్డి, మండల కో ఆప్షన్ సభ్యులు కరిముల్లా, మండల వైసీపీ అధ్యక్షులు తూము వెంకట సుబ్బారెడ్డి, సొసైటీ అధ్యక్షులు కుమ్మిత జయరామిరెడ్డి, యాడిక ఎలమందా రెడ్డి, ఎంపీడీవో కే యుగ కీర్తి, ఈఓఆర్‌డి కే జి ఎస్ రాజు, సర్పంచులు పి సుమలత శ్రీకాంత్ రెడ్డి, బ్రహ్మారెడ్డి, కాలేశావలి, సుబ్బారావు, మాజీ సొసైటీ అధ్యక్షులు పులి ప్రసాద్‌రెడ్డి, గ్రామ మాజీ సర్పంచ్ ఓబులరెడ్డి, ఎంపీటీసీ వెంకటేశ్వర్ రెడ్డి, గ్రామ నాయకులు ఎర్రారెడ్డి, పెద్ద వెంకటేశ్వర్ రెడ్డి, ఏపీఎం, సచివాలయ ఉద్యోగులు, గ్రామ వాలంటీర్లు, పాల్గొన్నారు.

పూలు చల్లుతూ మద్దిశెట్టి రవీంద్రను ఆహ్వానిస్తున్న గ్రామ మహిళలు

విద్యుత్ అదాలత్‌లతో వినియోగదారుల సమస్యలు పరిష్కారం

సీజీఆర్‌ఎఫ్ చైర్ పర్సన్ రిటైర్డ్ జడ్జి ఇమ్మానియేల్

విశాలాంధ్ర-కొనకనమిట్ల : విద్యుత్ అదాలత్ లద్వారా వినియోగదారుల విద్యుత్ సమస్యలు సత్వరమే పరిష్కరించడం జరుగుతుందని సిజిఆర్ ఎఫ్ చైర్పర్సన్ రిటైర్డ్ జడ్జి ఎస్ ఇమ్మానియేల్ పేర్కొన్నారు. సోమవారం మండల కేంద్రమైన కొనకనమిట్లలోని మండల పరిషత్ కార్యాలయ సమావేశపహాల్లో కన్స్యూమర్ గ్రీవెన్స్ రీడ్రే స్పెల్ ఫారం సీజీఆర్‌ఎఫ్ విజయవాడ వారి ఆధ్వర్యంలో జరిగిన విద్యుత్ వినియోగదారుల విద్యుత్ అదాలత్ అవగాహన సదస్సులు ముఖ్య అతిథిగా పాల్గొని మాట్లాడారు విద్యుత్తు అదాలత్తులో ఇచ్చిన ప్రతి అర్జీని పరిష్కరించడం జరుగుతుందని అన్నారు ఈ సదస్సులో మొత్తం 24 అర్జీలను వినియోగదారులు అందజేయగా 21 అర్జీలను అక్కడికక్కడే పరిష్కరించడం జరిగింద న్నారు మిగిలిన మూడు అర్జీలను వీలైనంత త్వరలో పరిష్కరించేందుకు విద్యుత్ అధికారులు చర్యలు తీసుకుంటారన్నారు. ఈ కార్యక్రమంలో ఒంగోలు విద్యుత్ ఎగ్జిక్యూటివ్ ఇంజనీర్ సత్యనారాయణ దర్శి విద్యుత్ ఎగ్జిక్యూటివ్ ఇంజనీర్ ఎస్ అబ్దుల్ కరీం కొనకనమిట్ల ఏఈ రామకృష్ణ దొనకొండ ఏఈ నాగూర్ పొదిలి ఏడి కే శ్రీనివాస్‌రెడ్డి స్వతంత్ర సభ్యురాలు సునీత విద్యుత్ అధికారులు అర్జీదారులు పాల్గొన్నారు.

విద్యార్థి దశ నుండే వినూత్న ఆలోచనలు ఉండాలి

విశాలాంధ్ర-తర్లుపాడు : మండలంలోని కలుజువ్వలపాడు జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలను ఈఎండిపి జిల్లా మేనేజర్ టి రమణ కుమారి ఆకస్మికంగా సోమవారం సందర్శించారు. ఈ సందర్భంగా పాఠశాల ప్రధానోపాధ్యాయుడు చిలకపాటి సత్యనారాయణ అధ్యక్షతన పాఠశాల ఆవరణలో సమావేశం నిర్వహించడం జరిగింది. ముఖ్య అతిథిగా జిల్లా మేనేజర్ టి రమణ కుమారి పాల్గొన్నారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ పాఠశా లలో చదువుతున్న 9వ తరగతి విద్యార్థిని, విద్యార్థులకు వ్యవస్థాపక మనస్తత్వ అభివృద్ధిని గురించి అర్థమయ్యే రీతిలో వారికి వివరించడం జరిగినది. అనంతరం పాఠశాల ప్రధానోపాధ్యాయుడు చిలకపాటి సత్యనారాయణ మాట్లాడుతూ విద్యార్థులు చిన్న వయసు నుండే వినూత్నమైన ఆలోచనలు కలిగి యున్న ఎడల వారు భవిష్యత్తులో గొప్ప పారిశ్రామిక వేత్తలుగా ఎదిగే అవకాశాలు మెండుగా ఉంటాయన్నారు. తర్వాత పాఠశాలలో ఈఏం డి పి నిర్వహిస్తున్న ఉపాధ్యాయులు కె శ్రీలక్ష్మి, కే పోలయ్యలు విద్యార్థులకు తగిన సూచనలు సలహాలు ఇవ్వడం జరిగింది. పాఠశాల ఉపాధ్యాయులు జి రామారావు, ఎస్ విజయ్ కుమార్, డి వేణుబాబు, తదితరులు పాల్గొన్నారు.

మైనారిటీ హక్కుల పరిరక్షణ సమితి కార్యవర్గ సభ్యుల ఎన్నిక

విశాలాంధ్ర-మార్కాపురం టౌన్ : మైనారిటీ హక్కుల పరిరక్షణ సమితి రాష్ట్ర అధ్యక్షులు ఫారుఖ్ షుబ్లీ ఆదేశాల మేరకు మార్కాపురం మైనారిటీ హక్కుల పరిరక్షణ కమిటీ గౌరవాధ్యక్షులుగా షేక్ ఖాసిం బాషా, అధ్యక్షుడుగా మొగల్ జాబిర్ హుస్సేన్ బేగ్, ఉపాధ్యక్షులుగా షేక్ మహబూబ్ బాషా మరియు షేక్ నాసర్, సెక్రటరీగా సయ్యద్ సిలార్, జాయింట్ సెక్రటరీగా సయ్యద్ నాయబ్ రసూల్(వలి) మరియు షేక్ జిలానీ బాషా, ట్రెజరర్ గా షేక్ తాజ్ మొహమ్మద్, ఉలేమా వింగ్ సభ్యులు గా హాఫిజ్ షేక్ మొహమ్మద్ సాదిఖ్ మరియు హాఫిజ్ సయ్యద్ షబ్బీర్ అహ్మద్, లీగల్ సెల్ సభ్యులుగా ప్రముఖ న్యాయవాది సయ్యద్ అలీ జహీర్, మహిళా వింగ్ అధ్యక్షురాలుగా రిహానా బానులు ఎన్నుకోబడ్డారు. కమిటీ సభ్యులుగా సయ్యద్ షాదా, షేక్ కబీర్, షేక్ రఫి, షేక్ తౌఫిక్ తదితరులు ఎన్నుకోబడ్డారు. ఈ కమిటీ ముఖ్య ఉద్దేశ్యం మైనారిటీ హక్కులను సామరస్యంగా పరిరక్షించుకోవటం ,కులమతాలకు అతీతంగా పార్టీలకు అతీతంగా సమాజ సేవ చేయటం అని మార్కాపురం మైనారిటీ హక్కుల పరిరక్షణ కమిటీ అధ్యక్షుడు మొగల్ జాబిర్ హుస్సేన్ బేగ్ తెలిపారు.

కొనకనమిట్లలో కార్తీక వన భోజన మహోత్సవం

విశాలాంధ్ర-కొనకనమిట్ల : మండల కేంద్రమైన కొనక నమిట్లలో వైద్యాధికారి ఎస్పీ బాలయ్య ఆధ్వర్యంలో వైద్య సిబ్బంది సోమవారం కార్తీక వనభోజన మహోత్సవం నిర్వహించారు. వైద్యాధికారి ఎస్పీ బాలయ్య వైద్యాధికారిణి డాక్టర్ సురేఖ పి.హెచ్.ఎన్ శైలజ హెల్త్ సూపర్వైజర్ ప్రతాపరెడ్డి కమ్యూనిటీ హెల్త్ అధికారులు ఆరోగ్య ఆశా కార్యకర్తలు వైద్య సిబ్బంది అందరూ కలిసి సమపంతి భోజనం చేశారు.

బాల్య వివాహాలు అరికట్టడం ప్రతి ఒక్కరి బాధ్యత

విశాలాంధ్ర-పీసీపల్లి : బాల్య వివాహాలు జరిపించడం చట్టరీత్యా నేరమని పీసీపల్లి ఐసిడిఎస్ సూపర్వైజర్ కేజీబీవీ పాఠశాల ప్రిన్సిపాల్ జరీనా సుజాత అన్నారు. సోమవారం కస్తూర్బా పాఠశాలలో చైల్డ్ మ్యారేజ్ పై అవగాహన కార్యక్రమం నిర్వహించారు. ఈ సందర్భంగా జరీనా సుజాత మాట్లాడుతూ బాల్య వివాహాలు చేయటం వలన ఆడపిల్లల చదువులు మధ్యలోనే ఆగిపోయే ప్రమాదం ఉందని మానసిక శారీరక సమస్యలు తలెత్తుతాయని పోషకాహారం కొరత ఏర్పడి రక్తహీనత సమస్యలు తలెత్తుతాయని అన్నారు చిన్నతనంలోనే గర్భం దాల్చడం వలన గర్భాశయ క్యాన్సర్ మొదలైన వ్యాధులు వచ్చే అవకాశం ఉందని బాల్య వివాహానిసేద చట్టం 2006 ప్రకారం ఎవరైనా బాల్య వివాహాలను జరిపించినా ప్రోత్సహించినా కఠిన చర్యలు తీసుకోవడంతో పాటు లక్ష మరో రెండు సంవత్సరాలు జైలు శిక్ష విధించడం జరుగుతుందన్నారు. పసిపిల్లల ఆరోగ్యం పై శ్రద్ధ చూపాలన్నారు. బాల్యవివాహాలు జరుగుతున్నట్లు మీ దృష్టికి వస్తే టోల్ ఫ్రీ నెంబర్ 1098కు లేదా పోలీస్ శాఖ వారికి గాని లేదా ఐసిడిఎస్ శాఖకు లేదా స్వచ్ఛంద సంస్థల ప్రతినిధులకు గాని తెలియపరచాలని అన్నారు. మహిళలు బాలికలు సాధికారత మరియు రక్షణ అంశాలపై ప్రతి ఒక్కరూ అవగాహన కలిగి ఉండాలని అన్నారు. బాల బాలికలకు వ్యాచరచన పోటీలు నిర్వహించారు.

సమాజ మార్పు కోసం పోరాడాలి

విశాలాంధ్ర-ఒంగోలు టౌన్ : సమాజంలో జరుగుతున్న అన్ని రకాల దోపిడీలకు వ్యతిరేకంగా, నూతన సమాజం కోసం విద్యార్థులు పోరాడాలని ప్రగతిశీల ప్రజాస్వామ్య విద్యార్థి సంఘం రాష్ట్ర ప్రధాన కార్యదర్శి రాజశేఖర్ విద్యార్థులకు పిలుపునిచ్చారు. సోమవారం నాడు ఒంగోలులోని ప్రభుత్వ ఐటిఐ కళాశాలలో జరిగిన పీడీఎస్‌యూ సభ్యత్వ నమోదు కార్యక్రమం జరిగింది. ఈ కార్యక్రమాన్ని ఉద్దేశించి రాజశేఖర్ మాట్లాడుతూ భారత జాతీయోద్యమం దగ్గర నుంచి నేటి వరకు సమాజ మార్పులో విద్యార్థుల పాత్ర కీలకమైంది అన్నారు. నేడు మారుతున్న సమాజంలో సామ్రాజ్యవాదం, ప్రపంచీకరణ విధానాలు విద్యార్థులను చెడు దోవ పట్టిస్తున్నాయన్నారు. నిత్యం ఇంటర్నెట్ ద్వారా అశ్లీల, బూతు వీడియోలు విద్యార్థులను గమ్యరహితులుగా మారుస్తున్నా యన్నారు. కేంద్రంలో రాష్ట్రంలో ఏలుతున్న ప్రభుత్వాలు విద్యార్థులకు, సమాజానికి అవసర మైన విద్యా విధానం కాకుండా భూత వైద్యం, మూఢనమ్మకాలను ప్రేరేపించే విద్యా విధానాలు తీసుకువస్తుందన్నారు. ఫలితంగా విద్యార్థులు శాస్త్రీయ దృక్పథాన్ని కోల్పోతున్నారు అన్నారు. దీనికి వ్యతిరేకంగా విద్యార్థులు చైతన్యవంతమై, శాస్త్రీయ విద్యా విధానం కోసం జరుగుతున్న పోరాటంలో భాగస్వాములు కావాలని పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో జిల్లా అధ్యక్షులు వెంకటేష్, ఒంగోలు నగర అధ్యక్షులు కోటయ్య, నగర నాయకులు చిన్ను, దాసరి వెంకటేష్, సుమన్ తదితరులు పాల్గొన్నారు.

పురందేశ్వరుని కలిసిన దోర్నాల బీజేపీ నాయకులు

విశాలాంధ్ర-పెద్దదోర్నాల : రాష్ట్ర కార్యవర్గ సమావేశానికి విచ్చేసిన రాష్ట్ర బారతీయ జనతా పార్టీ రాష్ట్ర అధ్యక్షురాలు దగ్గుపాటి పురందరేశ్వరిని కలసిన పెద్దదోర్నాల మండల పార్టీ అధ్యక్షులు గండి వీరారెడ్డి. రాష్ట్ర అధ్యక్షురాలు దగ్గు బాటి పురోజేశ్వరని మర్యాద పూర్వకంగా కలిశారు. పెద్దారవీడు మండలం అధ్యక్షులు బొచ్చు కోటిరెడ్డి మరియు కిసాన్ మోర్చా మండల అధ్యక్షులు అంబటి అల్లురెడ్డి మండలాల సమస్యలను తీసికెళ్లి చర్చిచడం జరిగింది. సమస్యలు 1గ్రామాలలో మంచినీళ్లు సమస్య 2వెలుగొండ ప్రాజెక్టు మొదలగు సమస్యలు గురించి మరియు మండలంలోని వీటి సమస్య గురించి తెలియజేశారు. బొచ్చు మల్లారెడ్డి, అల్లురెడ్డీ బిజెపి నాయకులు పాల్గొన్నారు.

విద్యార్థులకు బహుమతుల పంపిణీ

విశాలాంధ్ర-కనిగిరి : కనిగిరి శాఖా గ్రంథాలయంలో గ్రంథాలయ వారోత్సవాల ముగింపు వేడుకలు ఆదివారం గ్రంథపాలకుడు అహ్మద్ షరీఫ్ అధ్యక్షతన జరిగినవి. కనిగిరి మున్సిపల్ చైర్మన్ అబ్దుల్ గఫార్, ఎంపీపీ దంతులూరి ప్రకాశం, జెడ్పిటిసి కస్తూరి రెడ్డి మాట్లాడుతూ ప్రతి ఒక్కరూ గ్రంథాలయాన్ని ఉపయోగించుకొని జ్ఞానాన్ని పెంచుకోవాలని సూచించారు. గ్రంథాలయానికి కొత్తగా 2000 పుస్తకాలు వచ్చాయని వాటిని పాఠకులు చదువుకోవాలన్నారు. వారోత్సవాలు భాగంగా విద్యార్థులకు నిర్వహించిన వ్యాసరచన, వకృత్వం, డ్రాయింగ్, పాటలు, రన్నింగ్, కుర్చీలాటల పోటీలలో గెలుపొందిన విజేతలకు ప్రథమ, ద్వితీయ,తృతీయ బహుమతులు అందజేశారు. విద్యార్థులు ఎంతో ఆనందంగా పాల్గొన్నారు.జనవిజ్ఞాన వేదిక నాయకులు గయాజ్ మీడియా మిత్రులకు గ్రంథపాలకుడు అహ్మద్ షరీఫ్ ప్రత్యేక ధన్యవాదాలు తెలియజేశాడు. గోపాలకృష్ణరెడ్డి, జేపీ మరియు గ్రంథాలయాల విద్యార్థులు పాల్గొన్నారు.

భార్యను వేధించిన కేసులో భర్తకు జైలుశిక్ష

విశాలాంధ్ర-కనిగిరి : భార్యను వేధించిన కేసులో భరతకు జైలు శిక్ష విధించిన తీర్పును కనిగిరి జ్యుడీషియల్ ఫస్ట్ క్లాస్ మెజిస్ట్రేట్ భరత్ చంద్ర సోమవారం తీర్పునిచ్చారు. వివరాల్లోకెళ్తే పామూరు పోలీస్ స్టేషన్లో 2017 సంవత్సరంలో అప్పటి ఎస్సై వి.సాంబశివయ్యకు సింగరాయ కొండకు చెందిన బాపట్ల మధు, భార్యను వేధించినట్లు కేసు నమోదు చేశారు. భార్యను వేధించినట్లు నేరం రుజువు కావడంతో సోమవారం జడ్జి కే భరత్ చంద్ర నిందితుడు బాపట్ల మధుకు రెండు సంవత్సరాల కఠినకార శిక్ష మరియు ఐదువేల రూపాయల జరిమానా విధిస్తూ తీర్పునిచ్చారు.

సమస్యలు పరిష్కరించాలని వినతిపత్రం అందజేత

విశాలాంధ్ర-కొనకనమిట్ల : డాక్టర్ వైయస్సార్ క్లినిక్‌లో పనిచేస్తున్న కమ్యూనిటీ హెల్త్ అధికారుల సమస్యలు పరిష్కరించాలని కోరుతూ సోమవారం కొనకనమిట్లలోని ప్రాథమిక ఆరోగ్య కేంద్రంలో వైద్యాధికారి ఎస్పీ బాలయ్యకు మండలంలో పనిచేస్తున్న కమ్యూనిటీ హెల్త్ అధికారులు వినతిపత్రం అందజేశారు. జీతాలు సక్రమంగా చెల్లించాలని పది నెలల వేతన బకాయిలను విడుదల చేయాలని వేతన సవరణ చేయాలని నిర్దిష్టమైన జాబు చార్టులను ఏర్పాటు చేసి మా సర్వీసులను రెగ్యులర్ చేసి నిబంధనలను పక్కాగా అమలు చేయాలని వినతిపత్రంలో పేర్కొన్నారు. మా న్యాయమైన సమస్యలు పరిష్కరించేంతవరకు విడతల వారీగా నిరసన కార్యక్రమాలు చేపడతామన్నారు. డి. బాబురావు వల్లి పద్మ రమీజా రిబ్కా మేరీ ప్రసూన కే కీర్తనలు వినతిపత్రం అందజేసిన వారిలో ఉన్నారు.

మల్లికార్జున స్వామిని దర్శించుకున్న ఎంపీటీసీ స్వామి

విశాలాంధ్ర-హనుమంతునిపాడు : మండల పరిధిలోని నందనవనం పంచాయతీ నందు వెలసి ఉన్న మల్లప్ప సెలలోని మల్లికార్జున స్వామి వారిని దర్శించుకున్న నందనవనం ఎంపీటీసీ సూరిశెట్టి నారాయణస్వామి పాల్గొని స్వామి వారికి ప్రత్యేక పూజలు నిర్వహించి తీర్థ ప్రసాదములు స్వీకరించారు. ఈ సందర్భంగా నారాయణస్వామి మాట్లాడుతూ కనిగిరి నియోజకవర్గ ప్రజలకు మరియు మండల ప్రజలకు ఆ స్వామి ఆశీస్సులు ఎల్లవేళలా ఉండాలని ప్రత్యేక పూజలు నిర్వహించినట్లు ఎంపీటీసీ నారాయణస్వామి తెలిపారు. ఈ కార్యక్రమంలో తదితరులు పాల్గొన్నారు.

రాష్ట్రస్థాయి పోటీలలో కేజీబీవీ విద్యార్థులు

విశాలాంధ్ర-పామూరు: కర్నూలులో జరిగిన రాష్ట్రస్థాయి అండర్ 19 హ్యాండ్ బాల్ పోటీలలో ప్రకాశం జిల్లాకు ద్వితీయ స్థానం లభించినట్లు పామూరు కేజీబీవీ ప్రిన్సిపాల్ కె సంజన తెలిపారు. ఈ పోటీలలో పాల్గొనిన పామూరు కస్తూర్బా విద్యార్థినిలు కే హేమలత (ఇంటర్ ద్వితీయ సంవత్సరం), బి.అనుష్క (ఇంటర్ మొదటి సంవత్సరం), వై. శ్రావణి (పదవ తరగతి), ఎం.మానస విద్యార్థినులను ప్రిన్సిపాల్ కే సజన అభినందించారు. రాష్ట్రస్థాయి పోటీలకు శిక్షణ ఇచ్చి ప్రోత్సహించిన వ్యాయామ ఉపాధ్యాయురాలు వై సుజాతను ప్రిన్సిపాల్ కె సజన అభినందించారు.

ఆంధ్రప్రదేశ్‌కు జగన్ ఎందుకు కావాలి కార్యక్రమం

విశాలాంధ్ర-కొమరోలు : మండలంలోని సూరవారిపల్లి గ్రామంలో ఎంపీపీ కామూరి అమూల్య ఆధ్వర్యంలో ఆంధ్రప్రదేశ్‌కు జగనే ఎందుకు కావాలి కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ సందర్భంగా సూరవారి పల్లి పంచాయతీలో జరిగిన అభివృద్ధిని పంచాయతీలో ప్రజలకు అందిన సంక్షేమ పథకాలను సూచిస్తూ పట్టికను ఆవిష్కరిం చారు. అనంతరం జెండాను ఆవిష్కరించారు. తరువాత ఇంటింటికి వెళ్లి కరపత్రాలను పంచి 2024 ఎన్నికలలో మరో మారు సీఎం జగన్ కే ఓటు వేసి గెలిపించాలని వైయస్సార్ కాంగ్రెస్ పార్టీ నాయకులు కార్యకర్తలు విజ్ఞప్తి చేశారు. సర్పంచ్ కాశమ్మ, సర్పంచ్ జయరామిరెడ్డి, ఎంపీటీసీ శ్రీనివాసరెడ్డి స్థానిక వైఎస్ఆర్ కాంగ్రెస్ పార్టీ నాయకులు పాల్గొన్నారు.

తెదేపా మినీ మేనిఫెస్టో పథకాల ప్రచారం

విశాలాంధ్ర-కనిగిరి : కనిగిరి మునిసిపాలిటీలో 19వ రోజు సూరాపాపిరెడ్డి నగర్, కాశీపురంలో సోమవారం మన ఊరు...మన ఉగ్ర, భవిష్యత్తుకు గ్యారెంటీ-బాబు ష్యూరిటీ కార్యక్రమం జరిగింది. తెలుగుదేశం పార్టీ ఇంచార్జ్ మాజీ ఎమ్మెల్యే ముక్కు ఉగ్ర నరసింహారెడ్డి ఇంటింటికి తిరిగి భవిష్యత్తుకు గ్యారెంటీ పథకాల గురుంచి ప్రచారం చేశారు. మినీ మేనిఫెస్టో పథకాలను వివరిస్తూ కరపత్రాలు పంపిణీ చేశారు. ఈ కార్యక్రమంలో తెలుగుదేశం పార్టీ అధ్యక్షుడు షేక్ ఫిరోజ్, పట్టణ అధ్యక్షుడు తమ్మినేని శ్రీనివాసరెడ్డి, ఒంగోలు పార్లమెంట్ కార్యనిర్వాహక కార్యదర్శి తమ్మినేని వెంకటరెడ్డి, పార్వతి, అరుణ, నాయకులు పాల్గొన్నారు.

సంక్షేమ పథకాల ఆద్యులు సీఎం జగన్ మోహన్ రెడ్డి

ఎంపీపీ గంగసాని లక్ష్మీ హుస్సేన్ రెడ్డి

విశాలాంధ్ర-పామూరు : ఏ రాష్ట్రంలో అమలులో లేని సంక్షేమ పథకాలను సృష్టించి ఆంధ్రప్రదేశ్లో అమలు జరుగుతున్న ఏకైక ముఖ్యమంత్రి వైఎస్ జగన్మోహన్‌రెడ్డి అని ఎంపీపీ గంగసాని లక్ష్మీ హుస్సేన్‌రెడ్డి అన్నారు. సోమవారం మండలంలోని రావిగుంటపల్లి గ్రామంలో ఆంధ్రప్రదేశ్‌కి జగన్ ఎందుకు కార్యక్రమంను నిర్వహించారు. పార్టీలకు అతీతంగా కులమతాలకు అతీతంగా అర్హతే ప్రామాణికంగా సంక్షేమ పథకాలు అందజేస్తున్నందుకు ఆంధ్రప్రదేశ్ జగన్ కావాలని మరోసారి ముఖ్యమంత్రిగా చూడాలని ప్రజలు కోరుకుంటు న్నారన్నారు. మొదట వైసీపీ జెండాను ఆవిష్కరించారు. వైసీపీ మండల అధ్యక్షులు గంగసాని హుస్సేన్‌రెడ్డి, మండల కోఆప్షన్ సభ్యులు షేక్ కాజా నాయబ్ రసూల్, గట్ల విజయభాస్కర్ రెడ్డి, షేక్ ఖాదర్ బాషా, జొన్నలగడ్డ గోవిందయ్య తదితరులు పాల్గొన్నారు.

స్పందన అర్జీలను పరిష్కరించాలి

విశాలాంధ్ర-ఒంగోలు : స్పందన అర్జీలను సహేతుకంగా పరిష్కరించాలని జిల్లా కలెక్టర్ ఏ.ఎస్. దినేష్ కుమార్ స్పష్టం చేశారు. వీటిని పరిష్కరించిన అనంతరం అర్జీదారుల నుంచి ఈ.కె.వై.పి. తీసుకోవాలని సిబ్బందికి చెప్పారు. పోదువారం స్థానిక కలెక్టరేట్లోని స్పందన హాలులో "స్పందన", "డయల్ యువర్ కలెక్టర్ " కార్యక్రమంలో ప్రజల నుంచి ఫిర్యాదులు, విజ్ఞప్తులను ఆయన స్వీకరించారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ ఈ కార్యక్రమంలో 356 అర్జీలు వచ్చాయన్నారు. అర్జీలను పరిష్కరించడంలో పారదర్శకత ముఖ్యమని ఆయన పునరుద్ఘాటించారు. ప్రతి అర్జీని నిర్దిష్ట వ్యవధిలోగా కచ్చితంగా పరిష్కరించేలా చర్యలు తీసుకోవాలని చెప్పారు. అర్జీదారులను ఒకే సమస్యపై పదే పదే తిప్పుకోవడం మంచి పద్ధతి కాదని, పరిష్కరించలేని అర్జీలను వారికి అర్ధమయ్యేలా వివరించాలన్నారు. పిటిషన్లు రీఓపెన్ కాకుండా చూడాలని స్పష్టం చేశారు. స్పందన కార్యక్రమంలో వచ్చిన అర్జీలను పరిష్కరించడంలో నిర్లక్ష్యం వహించిన అధికారులపై కఠిన చర్యలు తీసుకుంటామని ఆయన హెచ్చరించారు. ముందుగా డయల్ యువర్ కలెక్టర్ కార్యక్రమంలో ప్రజలు ఫోన్లో ప్రస్తావించిన సమస్యల పరిష్కారానికి చర్యలు తీసుకోవాలని జిల్లా, మండల స్థాయి అధికారులను ఆదేశించారు. వీటిపై అప్పటికప్పుడే సంబంధిత అధికారులతో ఆయన ఫోన్లో మాట్లాడారు. పొదిలి మండలం నవమిట్ట గ్రామం నుంచి ఎస్.కె. బాదుల్లా ఫోన్ చేశారు. తమ భూమికి చిట్టా ఉందని, పాసు పుస్తకం ఇప్పించవలసినదిగా కలెక్టరు కోరారు. ఈ సమస్యమ పరిష్కరించవలసినదిగా పొదిలి మండల తహశీల్దార్మా కలెక్టర్ ఆదేశించారు. జరుగుమల్లి మండలం ఎడ్లూరు వారిపాడు గ్రామం నుంచి ఏ. రాజశేఖర్ ఫోన్ చేశారు. సర్వేనెం.4,5,30లలో గల భూమిని ఆక్రమించారని సమస్యను పరిష్కరించాలని కలెక్టర్‌ను కోరాడు. ఈ విషయంపై సమగ్ర విచారణ జరిపి సమస్యను పరిష్కరించాలని జరుగుమల్లి తహశీల్దారు కలెక్టర్ ఆదేశించారు. పెద్దారవీడు మండలం తోకపల్లి గ్రామం నుంచి ఎం. హరికృష్ణ ఫోన్ చేశారు. తాము ఇంటి నిర్మాణం కోసం దరఖాస్తు చేశామని మంజూరైందని, కానీ ఇంటికి సంబంధిం చిన సామగ్రి ఇవ్వలేదని కలెక్టర్కు పిర్యాదు చేశారు. ఈ సమస్యను పరిష్కరించాలని. సంబంధిత అధికారులను కలెక్టర్ ఆదేశించారు. జాయింట్ కలెక్టర్ శ్రీ కె.శ్రీనివాసులు, డిప్యూటీ కలెక్టర్లు గ్లోరియా, మాధురి, లోకేశ్వరరావు, వరకుమార్అధికారులు పాల్గొన్నారు.

పోలీస్ సేవలు వినియోగించుకోవాలి

మద్యం సేవించి నిర్లక్ష్యంగా - వాహనాలను నడుపుతున్న వైనం వాహనదారులు విరివిగా హెల్మెట్ ధరించండి ప్రాణాలు కాపాడుకోండి

విశాలాంధ్ర-పొన్నలూరు : గ్రామాల్లో ప్రజలు పోలీస్ సేవలు వినియోగించుకోవాలని స్థానిక ఎస్సై సాంబశివయ్య తెలిపారు. ప్రజలు పోలీస్ సేవలను అవగాహన పరుచుకుని సద్వినియోగం చేసుకోవాలన్నారు. నిత్యం రోడ్డు ప్రమాదాల రూపంలో కొనసాగుతున్న మరణ మృదంగాన్ని వాహనదారులు హెల్మెట్ ధరించుకోకపోవడం అతిగా మద్యం సేవించి నిర్లక్ష్యంగా వాహనాలు నడపడమే కారణం అవుతున్నాయని మద్యం మత్తు కారణంగా ప్రమాదాలు నివారించేందుకు పోలీసులు తనిఖీలు చేసినప్పటికీ ఫలితాలు అనుకూలంగా రావడం లేదు రోజురోజుకు ప్రమాదాల సంఖ్య పెరుగుతుండడంతో ప్రజలు కఠిన వైఖరిని అవలంబిస్తున్నారు. నిత్యం శ్వాస నిర్ధారణ పరీక్షలు చేసి తాగి వాహనం తోలుతున్నట్లు తేలితే కేసులు నమోదు చేసి కోర్టుకు హాజరు పరుస్తామన్నారు. మద్యం తాగి రోడ్డుపైకి వాహనాలతో వస్తామంటే పోలీసులకు కుదరదు పొమ్మంటున్నారు. ఈ నేపథ్యంలో నిత్యం తనిఖీలు నిర్వహిం చడం వాహన సోదరులకు బ్రీతింగ్ అనలైజర్‌తో తనిఖీలు చేయడం మద్యం సేవించి వాహ నాలు నడిపి నిబంధనలను అధిగమించవద్దని పోలీసులు సూచిస్తున్నారు మరికొన్ని చోట్ల కుటుంబ సభ్యుల పైన ప్రమాణాల సైతం చేస్తున్నారు. బెదిరించిన భయపెట్టిన తీరు మారకపోతే కేసులు నమోదు చేస్తామంటున్నారు.

న్యాయ విజ్ఞాన సదస్సు

విశాలాంధ్ర-గిద్దలూరు : ప్రపంచ బాలల దినోత్సవం సందర్భంగా గిద్దలూరులోని కృష్ణవేణి పబ్లిక్ స్కూల్ నందు మండల న్యాయసేవాధికార సంస్థ, గిద్దలూరు ప్యానల్ న్యాయవాదుల చేత న్యాయవిజ్ఞాన సదస్సును నిర్వహించారు. ఈ కార్యక్రమంలో ప్యానల్ న్యాయవాది ఎం.పిచ్చయ్య యాదవ్ మాట్లాడుతూ 14 సం. లలోపు పిల్లలు అందరూ చదువుకోవాలని ,చిన్నతనం నుంచే మంచి ప్రవర్తనతో తల్లిదండ్రులు మరియు ఉపాధ్యాయులు చెప్పే మంచి విషయాలు తెలుసుకోవాలని తెలిపారు.అలాగే ప్రాథమిక విధులు మరియు హక్కుల గురించి పిల్లలకు తెలియజేసారు. ప్యానల్ న్యాయవాది యస్.కె ఫాజిల్ మరియు న్యాయవాది ఇ. రైడర్ బాబు,పారా లీగల్ వాలంటీర్ అద్దంకి. మధుసూధనరావు స్కూల్ తెలుగు ఉపాధ్యాయుడు సి.హెచ్. ప్రవీణ్ కుమార్ మరియు మహిళ ఉపాధ్యా యులు కె.మమత, జాకీర, హేమలత, మాబున్ని, అంజలి, రేఖ, మంజు, శిరీష పాల్గొన్నారు.

నిర్మాణాలను త్వరితగతిన పూర్తి చేయాలి

జిల్లా కలెక్టర్ ఏ.ఎస్.దినేష్ కుమార్

విశాలాంధ్ర-ఒంగోలు : జిల్లాలో గ్రామీణ మౌలిక సదుపాయాల కల్పన నిధులు (ఆర్.ఐ.డి.ఎఫ్. నాబార్డు)తో నిర్మిస్తున్న అన్ని నిర్మాణాలను త్వరితగతిన పూర్తి చేయాలని జిల్లా కలెక్టర్ ఏ.ఎస్.దినేష్ కుమార్ అధికారులను ఆదేశించారు. సోమవారం స్థానిక ప్రకాశం భవనంలోని మినీ కాన్ఫరెన్స్ హాలులో ఆర్.ఐ.డి.ఎఫ్‌పై సంబంధిత శాఖలతో ఆయన సమీక్షా సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా కలెక్టర్ మట్లాడుతూ జిల్లాలో ట్రాన్స్ 2022-2028 సంవత్సరాలకు వివిధ దశలలో ఆర్.ఐ.డి.ఎఫ్. ద్వారా మంజూరైన పనులను వేగంగా పూర్తి చేయాలన్నారు. ఈ నిర్మాణాలకు సబంధించి సుమారు రూ.750 కోట్లు మంజూరయ్యాయని కలెక్టర్ తెలిపారు. ఈ పనులన్నింటినీ నిర్దిష్ట వ్యవధిలోగా కచ్చితంగా పూర్తి చేసి సంబంధిత బిల్లులను వెంటనే అప్లోడ్ చేయాలని ఆయన చెప్పారు. పూర్తయిన నిర్మాణాలకు సంబంధించి ప్రాజెక్ట్ కంప్లీట్ రిపోర్ట్ను నాబార్డుకు వెంటనే పంపాలన్నారు. ఇందులో భాగంగా మార్కాపురం మెడికల్ కాలేజీ, దోర్నాలలోని మల్టీస్పెషాలిటీ ఆసుపత్రి నిర్మాణాల పురోగతిపై ఆయన సమీక్షించారు. వ్యవసాయ శాఖకు సంబంధించి అగ్రిల్యాబ్స్, నాడు-నేడు క్రింద పాఠశాలల భవనాలు, పశుసంవర్ధక శాఖకు సంబంధించి వెటర్నరీ ఆసుపత్రులు, అంగన్వాడీ కేంద్రాలు, పంచాయతీరాజ్, రోడ్లు మరియు భవనాలు, ఆర్.డబ్ల్యు. ఎస్. శాఖల ద్వారా జరుగుతున్న పనుల పురోగతిపైనా కలెక్టర్ సమీక్షించారు. ఈ కార్యక్రమంలో నాబార్డు డి.డి. ఎం. రవికుమార్. ఆర్. డబ్ల్యు. ఎస్. ఎస్.ఈ. మర్దన్ అలీ, ఆర్ అండ్ బి. ఎస్.ఈ. దేవానందం, పశుసంవర్ధక శాఖ జె.డి. బేబీరాణి, పంచాయతీ రాజ్ ఎస్.ఈ. కొండయ్య, సంబంధిత శాఖల అధికారులు పాల్గొన్నారు.

స్కిల్ కేసులో చంద్రబాబుకి బెయిల్ పై దామచర్ల హర్షం

విశాలాంధ్ర-ఒంగోలు: తెలుగుదేశం పార్టీ జాతీయ అధ్యక్షులు నారా చంద్రబాబు నాయుడుకు స్కిల్ కేసుకు సంబంధించి ఆంధ్రప్రదేశ్ హైకోర్టు బెయిల్ మంజూరు చేయడంపట్ల హర్షం వ్యక్తం చేస్తున్నట్లు జనార్ధన్ రావు మీడియాకు తెలియజేశారు. వైఎస్ఆర్ కాంగ్రెస్ పార్టీ అధినేత జగన్మోహన్ రెడ్డి రాజకీయ కక్షసాధింపు చర్యలో భాగంగా చంద్రబాబుపై నిరాధారమైన ఆరోపణలతో స్కిల్ డెవలప్మెంట్ కార్పొరేషన్ లో అవినీతి జరిగిందని గగ్గోలు పెట్టిన "న్యాయం గెలిచింది - ప్రజలకు నిజం తెలిసిందని" దామచర్ల అన్నారు. చంద్రబాబుపై జగన్మోహన్ రెడ్డి చేసిన ఆరోపణలలో వాస్తవం లేదనే విషయాన్ని వైఎస్ఆర్ కాంగ్రెస్ పార్టీ నాయకులు తెలుసుకోవాలని, చంద్రబాబు నాయుడు నిప్పులాంటి వారనే విషయాన్ని వైసీపీ శ్రేణులు గుర్తుంచుకోవాలన్నారు. చంద్రబాబు నాయుడుపై వైఎస్ఆర్ కాంగ్రెస్ పార్టీ నాయకులు నిరాధారమైన ఆరోపణలు చేస్తే ప్రజలు చూస్తూ ఊరుకోబోరని 2024 సంవత్సరంలో జరగనున్న అసెంబ్లీ ఎన్నికల్లో వైఎస్ఆర్ కాంగ్రెస్ పార్టీకి తగిన బుద్ధి చెబుతారని దామచర్ల అన్నారు.

వైభవంగా జాతీయస్థాయి బాలల పురస్కారాలు

విశాలాంధ్ర-ఒంగోలు టౌన్ : జాతీయస్థాయి బాలల పురస్కారాలు వేడుకలు ఒంగోలులో అత్యంత వైభవంగా జరిగాయి గ్రేస్ ఫౌండేషన్ మరియు లిటిల్ చాంప్ అకాడమీ ఆఫ్ ఇండియా ఆధ్వర్యంలో జరిగిన ఈ వేడుకల్లో ఆంధ్రప్రదేశ్ తెలంగాణ రాష్ట్రాల నుండి పలువురు హాజరై పురస్కారాలు అందుకున్నారు. ఈ సందర్భంగా లిటిల్ చాంప్స్ అకాడమీ ఆఫ్ ఇండియా సెక్రెటరీ బుచ్చేస్వర్ రావు చేస్తున్న కృషిని పలువురు అభినందించారు. ప్రముఖ వైద్యురాలు డాక్టర్ సనాల మహిత మాట్లాడుతూ బాలల్లో ఉండే సృజనాత్మకతను వెలికితీసే విధంగా వారిని తీర్చిదిద్దటం మంచి పరిణామం అని ప్రాథమిక స్థాయి నుండి విద్యార్థులను పోటీ తత్వంలో తీర్చిదిద్దటం ఎంతో శుభ పరిణామం అన్నారు. ప్రతి ఒక్కరిలో టాలెంట్ ఉంటుందని దానిని వెలుగులోకి తీసుకురావటం మంచి పరిణామం అన్నారు. ఈ సందర్భంగా బుచ్చేశ్వరరావు చేసిన ప్రశంసనీయమన్నారు. కూచిపూడి నాట్యప్రదర్శన చేసిన చిన్నారులు ఎంతగానో ఆకట్టుకున్నారని అన్నారు. తాను కూడా బాల్యంలో కూచిపూడి నాట్యం నేర్చుకున్నానని ఇప్పటి ప్రదర్శన చూస్తుంటే చిన్ననాటి జ్ఞాపకాలు గుర్తుకు వచ్చాయని చిన్నారులు అభినందించారు. జనరల్ ఫిజీషియన్ డాక్టర్ సనాల ధీరజ్ బాబు మాట్లాడుతూ సేవా భావంతో పనిచేయటం చాలా గొప్ప విషయమని ఎన్నో ప్రదేశాలతో ఇటువంటి కార్యక్రమాలు నిర్వహిస్తున్న ప్రతి ఒక్కరూ అభినందనీ యులు అన్నారు బుచ్చేస్వర రావు.తో మాకు ఆత్మీయ అనుబంధం ఉండదని ఎటువంటి కార్యక్రమాలు చేయటంలో అందరితో నడిపించే విధానం చాలా వినూత్నంగా ఉంటుందని అన్నారు. ప్రతి ఒక్కరూ ఆయన చేస్తున్న సేవలకు ప్రోత్సహించాలని అన్నారు సభకు అధ్యక్షత వహించిన డాక్టర్ కొలతలు రవిబాబు మాట్లాడుతూ ప్రతి ఒక్కరికి బాధ్యత ఉంటుందని ఆ బాధ్యతను సక్రమంగా నిర్వర్తించాల్సిన అవసరం ఎంతైనా ఉన్నదని అన్నారు తనకు ఈ వేదికపై గౌరవం ఇచ్చి పురస్కారం అందజేయడం చాలా సంతోషంగా ఉండదని బాల అభివృద్ధి కోసం పనిచేసేటువంటి సంస్థలు చాలా తక్కువగా ఉన్నాయని వాటిలో ప్రథమ స్థానంలో లిటిల్ అకాడమీ ఆఫ్ ఇండియా సంస్థ ఉంటుందని అన్నారు వర్ధమానాటి కుమారి మన్నే టీనా చౌదరి మాట్లాడుతూ గ్రేస్ ఫౌండేషన్ మరియు లిటిల్ ఛాంస్ అకాడమీ ఆఫ్ ఇండియా ద్వారా నిర్వహించని కార్యక్రమం ఎంతగానో ఆకట్టుకున్నారని అన్నారు. కూచిపూడి నృత్య ప్రదర్శన చిన్నారులను పట్ల వారిలో ఉండే అంకితభావం తెలియజేసిందని అన్నారు. చిలకలూరిపేటకు చెందిన నాట్యగురువు శ్రీమతే నాగ తులసి శ్యామల ఆధ్వర్యంలో శ్రీ నవదుర్గ నాట్య ధార్మిక కూచిపూడి విద్యార్థులు చక్కటి ప్రదర్శన నిర్వహించారు అలాగే స్నేహ నాచా అకాడమీ గిద్దలూరుకు చెందిన స్నేహనాట్య అకాడమీ నాట్య గురువు డాక్టర్ ప్రతిమ సునీల్ ఆధ్వర్యంలో కూచిపూడి ప్రదర్శన విద్యార్థులు చక్కగా ప్రదర్శన చేశారు. అలాగే నరసరావుపేటకు చెందిన లలిత నాట్య అకాడమీ నాట్య గురువు చలువాది లలిత ఆధ్వర్యంలో కూచిపూడి నృత్య ప్రదర్శన విద్యార్థులు నిర్వహించారు. అనంతరం వారికి బంగారు నటరాజ్ విగ్రహాలు మెమోంటో సర్టిఫికెట్లు అందజేయడం జరిగింది. ఈతముక్కలు చేనేత కాలనీ పాఠశాలలో సహాయం ఉపాధ్యాయులుగా పనిచేస్తున్న వాలంటీర్లు సింహాద్రి దివ్య మరియు నీలవేణి వీరిద్దరికీ 1500 రూపాయలు నగదు బహుమతి ప్రశంసా పత్రాలు అందజేశారు. అనంతరం పలువురికి పురస్కారాలు అందజేశారు చీమకుర్తికి చెందిన డాక్టర్ మద్దాలి మాధవరావుకు రాజీవ్ గాంధీ స్ఫూర్తి సేవ ఇంటర్నేషనల్ పురస్కారం అందజేశారు సత్తెనపల్లికి చెందిన డాక్టర్ సరికొండ రమాదేవి మరియు ప్రస్తుతం రవికుమార్‌కు జాతీయ పుర పురస్కారాలు అందజేశారు. ఈ సందర్భంగా బాల బాలికలు అత్యంత వైభవంగా కూచిపూడి నృత్యలు ప్రదర్శించారు. 100 మంది బాలలకు పుష్కారాలను అందజేశారు.

గుంటి గంగక్షేత్రంలో జిల్లా పరిషత్ చైర్పర్సన్

విశాలాంధ్ర-తాళ్లూరు : ప్రకాశం జిల్లా జిల్లా పరిషత్ చైర్మన్ బూచేపల్లి వెంకాయమ్మ సోమవారం మండలం లోని తూర్పు గంగవరం పంచాయతీ పరిధిలో గల గుంటి గంగక్షేత్రంలో పర్యటించారు. ఈ సందర్భంగా ఆమె గుంటి గంగ దేవాల యంలో ప్రత్యేక పూజలు నిర్వహించారు. ముందుగా దేవా దాయ శాఖ రికార్డ్ అసిస్టెంట్ కే శ్రీనివాసరావు జిల్లా పరి షత్ చైర్మన్ వెంకయ్యముకు శాలువా కప్పి సాంప్రదాయ బద్ధంగా దేవాలయంలోకి ఆహ్వానించారు. దేవాలయంలో ప్రత్యేక పూజలు నిర్వహించారు. తదనంతరం క్షేత్రంలో నూతనంగా ప్రారంభిస్తున్న శివాలయ ప్రారంభోత్సవ కార్యక్రమానికి, నూతన విగ్రహ ప్రతిష్ఠ, ధ్వజస్తంభ ప్రతిష్ఠ కార్యక్రమంలో ఆమె పాల్గొన్నారు. మాజీ ఎంపీపీ రాష్ట్ర వైసీపీ సంయుక్త కార్యదర్శి పి మధుసూదన్ రెడ్డి, వైసిపి నాయకులు గుజ్జుల యోగి రెడ్డి, గుజ్జుల తిరుపతిరెడ్డి, ఇతర వైసీపీ నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

కుటుంబాల సమాచారం బయట కొస్తే జైలు కెళ్లడం ఖాయం

మండల ప్రత్యేకాధికారి సాయికుమార్

విశాలాంధ్ర-పుల్లలచెరువు : కులగణన సర్వే చేసేట ప్పుడు కుటుంబాల సమాచారం బయటకొస్తే జైలు కెళ్లడం ఖాయం అని డిఎల్డివో, మండల ప్రత్యేకాధికారి బివిఎస్ సాయి కుమార్ హెచ్చరించారు. ఎంపిడివో కార్యాలయంలో కుల గణన పై శిక్షణా కార్యక్రమం సోమవారం జరిగింది. కార్యక్రమంలో డిఎల్డివో సాయికుమార్ మాట్లాడుతూ వాలంటీర్లతో పాటు సచివాలయ ఉద్యోగులు తప్పనిసరిగా కుల గణనలో పాల్గొనాలన్నారు. వాలంటీర్ సర్వే ప్రారంభించిన నాటి నుండి పూర్తయ్యేవరకు ఒకే మొబైల్‌ను వాడాలన్నారు. సర్వే కోసం ఎంపిడివో, తహసిల్దార్, ఈవోఆర్డిలు కమిటీగా ఏర్పడాలన్నారు. వాలంటీర్లు, సచివాలయ ఉద్యోగులు సంయుక్తంగా సర్వే నిర్వహించాలన్నారు. సీఎం ఎమ్మెస్ ఐడితో ఓపెన్ చేయాలన్నారు. ఇద్దరిది ఈకేవైసి చేయాలన్నారు. ఐరిష్ ద్వారా కూడా చేయవచ్చున్నారు. దీనికి ఓటిపి లేదన్నారు. కులగణన రహస్య సమాచారమని ఈ సర్వే స్క్రీన్ షాట్ తీసి ఆ విషయం బయటకు వెళ్తే జైల్లో పెడతారని ఆయన తెలిపారు. 8 సంవత్సరాలకు తక్కువ ఉన్న వారికి ఈకేవైసితో పనిలేదని అన్నారు. ఈసర్వే ఆధార్‌తో కాకుండా సీఎం ఎమ్మెస్ ఐడితో ఓపెన్ చేయాలన్నారు. గతంలో 1931లో ఈ సర్వే జరిగిందని మళ్లీ ఇప్పుడు జరుగుతుందన్నారు. వాలంటీర్లు, సచివాలయ ఉద్యోగులు ప్రతి కుటుంబం వద్దకెళ్లి సర్వేను పూర్తి చేయాలన్నారు. ఎంపిడివో మరియదాసు, ఈవోఆర్డీ శరత్‌బాబు, పంచాయతీ కార్యదర్శులు, సచివాలయ ఉద్యోగులు, వాలంటీర్లు పాల్గొన్నారు.

టీడీపీ కార్యాలయంలో సంబరాలు

విశాలాంధ్ర-ఒంగోలు : మాజీ ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడుకి హైకోర్టు స్కిల్ కేసులో రెగ్యులర్ బెయిల్ మంజూరు చేసిన సందర్భంగా దామచర్ల జనార్దన్ ఆదేశాలమేరకు ఒంగోలు నియోజకవర్గ టీడీపీ కార్యాలయం నందు టీడీపీ నాయకులు బాణ సంచా పేల్చి, బాబు చిత్రపటానికి పాలాభిషేకం చేయడం జరిగినది. నాయకులు మాట్లాడతూ చంద్రబాబు గారికి రెగ్యులర్ బెయిల్ రావడం సంతోషకరం తప్పుడు కేసులు న్యాయస్థానాల్లో నిలబడవు. న్యాయస్థానాలపై పూర్తి నమ్మకంతోనే ఇన్ని రోజులు అక్రమ కేసులపై పోరాడాం. తప్పుడు కేసులు న్యాయాస్థానాల ముందు నిలబడవని జగన్ రెడ్డి ప్రభుత్వం ఇప్పటికైనా తెలుసుకోవాలి. న్యాయస్థానాన్ని తప్పుదారి పట్టించే ప్రయత్నాన్ని ఏపీ సీఐడీ మానుకోవాలి. జగన్ రెడ్డి కళ్లలో ఆనందం కోసం ఇప్పటికీ సీఐడీ బుకాయించడం సిగ్గుచేటు.స్కిల్ డెవలప్మెంట్ కేసులో మాజీ ముఖ్యమంత్రి నారా చంద్రబాబునాయుడు 53 రోజులు జైలులో ఉండటం చాలా దురదృష్టం. తెలుగుదేశం పార్టీ మాత్రమే కాదు పక్క రాష్ట్రాలు భారతదేశ మరియు వివిధ దేశాల్లో ఉన్న తెలుగు వారందరూ కూడా వారి యొక్క సంఘీభావాన్ని తెలియజేశారు నిరసనలు ఆందోళనలు చేశారు. ఎప్పుడు లేదు ఒక నాయకుడిని అరెస్ట్ చేస్తే ప్రజల్లో ఆందోళన మరియు ఆగ్రహావేశాలు చూసాము. అన్యాయంగా మా నాయకుడు చంద్రబాబు నాయుడు గారిని జైల్లో ఉన్నారు అనే బాధ కసి మా లో ఉన్నాయి. రెగ్యులర్ బెయిల్ వచ్చిందని మేమేమి పొంగిపోవడం లేదు మిగిలిన కేసుల్లో కూడా బయలు వస్తుంది. ఈ కార్యక్రమంలో మంత్రి శ్రీనివాసరావు, కామేపల్లి శ్రీనివాసరావు, కొఠారి నాగేశ్వరావు, కే కుసుమ కుమారి, బండారు మదన్, షైక్ కపిల్ బాషా, పి హఫుయ్యరాజు, ఆర్ల వెంకట రత్నం,టి రమాదేవి,నాలం నరసమ్మ, పసుపులేటి సునీతా, బీరం అరుణారెడ్డి,టి అనంతమ్మ, పి వెంకటేశ్వరెడ్డి, పల్లపోతు వెంకటేశ్వర్లు, దాయినేని ధర్మ, నాపూరి కుమార్, గొల్లపూడి బాబురావు, ఉప్పలపాటి నాగేంద్రమ్మ, నడమానూరి రమేష్ మరియు నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

మండల పరిషత్ ఉపాధ్యక్ష పదవికి రాజీనామా

విశాలాంధ్ర-పుల్లలచెరువు : మండల పరిషత్ ఉపాధ్యక్ష పదవికి శతకొడు ఎంపిటిసి కందుల వెంకటయ్య సోమవారం రాజీనామా చేశారు. గత ఎంపిటిసి ఎన్నికల్లో శత కొడు ఎంపిటిసిగా ఎన్నికై మండల ఉపాధ్యక్ష పదవి పొందాడు. ఎంపిపిగా ఉన్న మండాలాజర్ వ్యక్తిగత కారణాలతో ఇటీవల తన పదవికి రాజీనామా చేశారు. దీంతో ఎన్నికల కమీషన్ ఆదేశాల మేరకు ఎంపీపీ పదవికి ఎన్నిక జరిగింది. ఈ ఎన్నికలో శతకొడు ఎంపిటిసి కందుల వెంకటయ్య ఎంపిపిగా ఏకగ్రీవంగా ఎన్నికయ్యారు. మండల పరిషత్ ఉపాధ్యక్ష పదవికి వెంకటయ్య రాజీనామాచేశారు. రాజీనామా లేఖను జిల్లాపరిషత్ ముఖ్య కార్యనిర్వహణాధి.కారి జాలిరెడ్డికి తన రాజీనామాపత్రాన్ని వెంకటయ్య సోమవారం అందజేశారు.

మద్య నిషేధం అసాధ్యమని టీడీపీ అధ్యక్షులు అచ్చెన్న మాట్లాడటం హాస్యాస్పదం

విశాలాంధ్ర-యర్రగొండపాలెం : మద్య నిషేధం అసాధ్యమన్న తెలుగుదేశం పార్టీ రాష్ట్ర అధ్యక్షులు అచ్చెన్నాయుడు వాఖ్యలను ఏపిసిసి సభ్యులు యర్రగొండపాలెం కాంగ్రెస్ పార్టీ నియోజకవర్గ ఇన్చార్జి మెడబలిమి వెంకటేశ్వరరావు తీవ్రంగా ఖండించారు. సోమవారం కాంగ్రెస్ పార్టీ కార్యాలయంలో పాత్రికేయుల సమావేశంలో ఆయన మాట్లా డుతూ తెలుగుదేశం ప్రభుత్వం 2014లో మద్య నియంత్రణ చేస్తామని హామీ ఇచ్చిందని అధికారంలోకి వచ్చిన తర్వాత ఈ విషయమే మరిచిపోయినట్లు నటిస్తుందని మండిపడ్డారు. 2017-18లో రాష్ట్రంలో మహిళల ఆందోళన తర్వాత మహిళలు అనుమతించిన చోటే షాపులు తెరవాలని, వద్దన్న చోట షాపులు మూసివేయాలని ఆనాటి మంత్రివర్గ సమావేశం తీర్మానించిందని ఆ ఆందోళనలో పాల్గొన్న ప్రతిపక్ష నేత జగన్ మద్య నిషేధం హామీ ఇచ్చారని గుర్తు చేశారు. ఇచ్చిన హామీని అమలు చేయాలని డిమాండ్ చెయ్యాలిసిన నేటి ప్రతిపక్ష హోదాలో ఉన్న తెలుగుదేశం నాణ్యమైన మద్యం సరఫరా చేస్తామనడం దుర్మార్గమైన చర్య అన్నారు. తెలుగు రాష్ట్రాలలో పాలక పార్టీలు పోటీపడి లాభాపేక్షతో వీధి వీధికి, ఇంటింటికీ మద్యం సరఫరా చేస్తూ భారీగా లాభాలు అర్జిస్తున్నారని విచ్చల విడిగా మద్యం, గంజాయి లాంటి మత్తు మందుల ఫలితంగా అత్యాచారాలు, హత్యలు నేరాలు పెరుగుతూ కుటుంబాల వినాశనానికి కారణం అవుతున్నాయని ఆవేదన వ్యక్తపరిచారు.

గుంతల ఆంధ్రప్రదేశ్ కు దారేది

విశాలాంధ్ర-హనుమంతునిపాడు : కనిగిరి నియోజకవర్గం టీడీపీ ఇంచార్జ్ మరియు మాజీ శాసనసభ్యులు డాక్టర్ ముక్కు ఉగ్రనరసింహారెడ్డి ఆదేశాల మేరకు హనుమంతునిపాడు మండల టీడీపీ అధ్యక్షులు సానికొమ్ము తిరుపతిరెడ్డి ఆధ్వర్యంలో వేములపాడు గ్రామములో "గుంతల ఆంధ్రప్రదేశ్ కు దారేది "కార్యక్రమంలో భాగంగా వేములపాడు కూడలి నుండి గ్రామములోకి వెళ్లే రోడ్డు గుంటలను చూపిస్తూ నినాదాలు చేస్తూ ర్యాలీ నిర్వహించి నిరసన తెలియజేయడం జరిగింది.ఈ కార్యక్రమంలో టీడీపీ,జనసేన పార్టీ నాయకులు టీడీపీ మండల ప్రధాన కార్యదర్శి మురహరి నరసయ్య,కందుల వెంకటసుబ్బారెడ్డి,చీకటి వెంకట సుబ్బయ్య,ముక్కు వెంకటేశ్వర్‌రెడ్డి,మల్లెల తిరుపతయ్య,కుడుముల కొండయ్య,పిడతల ప్రసాద్, జుటికే ఏలేశ్,వేసపోగు సుందరయ్య,టవర్ శ్రీను, కోడిదల వెంకటేశ్వర్లు, గుంటకల చెన్నయ్య,సిరిగిరి నాగేశ్వరరావు,బత్తుల గురవయ్య,కోతుల సుబ్బారావు,బత్తుల దేవ సహాయం,గుంటకల వెంకటేశ్వర్లు,డిష్ శ్రీను సూరిశెట్టి శివ మరియు జనసేన పార్టీ నాయకులు అధ్యక్షులు ఆకుపాటి వెంకటరావు,పరిసపోగు కమలాకర్,పరిసపోగు నాగేంద్రబాబు,కోళ్ల ద్యాని తదితరులు కలసి ఈ కార్యక్రమంలో పాల్గొనడం జరిగింది.

నిరుపేద కుటుంబానికి జనసేన నిత్యావసరాలు

విశాలాంధ్ర-ఒంగోలు : జనసేన పార్టీ అధ్యక్షులు పవన్ కళ్యాణ్ ఆశీస్సులుతో ప్రకాశం జిల్లా జనసేన పార్టీ అధ్యక్షులు షేక్ రియాజ్ సూచనల మేరకు ఒంగోలు నియోజకవర్గంలో జరుగుతున్న జన చైతన్య యాత్రలో వచ్చిన వినతి మేరకు సోమవారం 9వ డివిజన్‌లోనీ పులి వెంకట రెడ్డి కాలనీలో ఒక కుటుంబానికి జనసేన పార్టీ వాణిజ్య విభాగ నాయకులు షేక్ కరీముల్లా సహకారంతో నిత్యావసర సరుకులు మరియు మందుల కొరకు రెండు వేల ఆర్థిక సాయం అందజేయడం జరిగింది,అలానే పులి వెంకట్ రెడ్డి కాలనీలో ఒక వృద్ధ మహిళకు జనసేన పార్టీ వాణిజ్య విభాగ నాయకులు పయ్యావుల రాము సహకారంతో నిత్యవసర సరుకులు అందజేయడం జరిగింది. ప్రకాశం జిల్లా జనసేన పార్టీ ఉపాధ్యక్షులు చిట్టెం ప్రసాద్, ప్రకాశం జిల్లా జనసేన పార్టీ కార్యదర్శులు చనపతి రాంబాబు, కళ్యాణ్ ముత్యాల, ఒంగోలు నగర జనసేన పార్టీ ప్రధాన కార్యదర్శి పల్ల ప్రమీల, ఒంగోలు నగర జనసేన పార్టీ కార్యదర్శి గోవింద్ కోమలి, వీర మహిళ మాదాసు సాయి నాయుడు, 28వ డివిజన్ అధ్యక్షులు కోట సుధీర్,9వ డివిజన్ అధ్యక్షులు రమేష్, నరసింహారావు, తాటిపత్రి జాన్, ధోని తదితరులు పాల్గొన్నారు.

రాష్ట్రంలో అరాచక,అవినీతి, విధ్వంసకర పాలన

-బీజేపీ రాష్ట్ర అధ్యక్షురాలు పురందేశ్వరీ ధ్వజం



విశాలాంధ్ర-ఒంగోలు : రాష్ట్రంలో జగన్ అరాచక, అవినీతి, విధ్వంసకర పాలన సాగిస్తున్నారని, ఈ పాలనను రాష్ట్రం నుండి తరిమివేసేంత వరకు ప్రతి కార్యకర్త కష్టించి పనిచేయలని బిజెపి రాష్ట్ర అధ్యక్షు రాలు దగ్గుబాటి పురందేశ్వరి పిలుపు నిచ్చారు. ప్రకాశం జిల్లా ఒంగోలులోని విష్ణుప్రియ కన్వెన్షన్ హాలులో సోమవారం బిజెపి కార్యవర్గ సమావేశం నిర్వహించారు.ఈ సమావేశానికి అధ్యక్షత వహించిన పురందేశ్వరి ఈ సందర్భంగా మాట్లాడుతూ రాష్ట్రంలో కరవు పై అధ్యయనం చేయడానికి ప్రాంతాల వారీగా నాలుగు కమిటీ లు నియమిస్తున్నట్లు ప్రకటించారు. రాష్ట్రంలో అరాచక, అవినీతి, విధ్వంస కర పాలన పై బిజెపి ఉద్యమం చేస్తుందన్నారు. తొమ్మిదిన్నర సంవత్సరాలగా ప్రధాన మంత్రి నరేంద్ర మోడీ సంక్షేమం పాలన అందిస్తున్నారన్నారు. దశాబ్దాల కాలంగా పెండింగ్‌లో ఉన్న మహిళా బిల్లు కేంద్రం తీసుకుని వచ్చిందన్నారు. మహిళా బిల్లు 33శాతం రిజర్వేషన్ అమలుకు చిత్తశుద్ధితో బిజెపి ఉన్న విషయం వివరించారు. బీజేపీ ఉద్యమం చేసిన తర్వాత కేంద్రం అధికారులు వచ్చి పరిశీలన కు వచ్చారన్నారు. ఇసుక మాఫియా పై ప్రశ్నిస్తే వ్యక్తి గత దూషణలకు రాష్ట్ర ప్రభుత్వం దిగుతోందన్నారు. బిజెపి అవినీతి పైన పోరాటం చేస్తోందన్నారు. గళం విప్పింది బిజెపి మాత్రమే అన్నారు. కేంద్రం సహకారం వల్లే అభివృద్ధి జరుగుతుందన్నారు. ఈ కార్యక్రమంలో బిజెపి రాష్ట్ర నాయకులు పాల్గొన్నారు.

ఉత్సాహంగా నారాయణ స్కూల్ ప్రీమియర్ లీగ్ ఆటలు పోటీలు

విశాలాంధ్ర-ఒంగోలు : స్థానిక భాగ్యనగర్ లో ఉన్న నారాయణ ఒలంపియాడ్ స్కూల్ లో జరుగుతున్న ప్రీమియర్ లీగ్ ఆటల పోటీలు పోటా పోటీగా నువ్వా నేనా అన్నట్టుగా ఉత్సాహంగా జరుగుతున్నాయి. నారాయణ విద్యాసంస్థల ఏజీఎం పెద్దిరెడ్డి, ప్రిన్సిపాల్ వేదవతి ముఖ్య అతిథులుగా పాల్గొన్నారు. కార్యక్రమానికి ముందుగా ఏజీఎం, ప్రిన్సిపల్ లు జ్యోతి ప్రజ్వలన చేసి ఆకలి పోటీలను ప్రారంభించారు. ఈ సందర్భంగా ప్రిన్సిపల్ వేదవతి మాట్లాడుతూ చదువులతో పాటుగా ఆటలు కూడా మనిషి పురోగతికి తోడ్పడతాయని, శారీరిక చురుకుతడంతో పాటు మేధాశక్తికి ఇవి ఎంతో ఉపయోగపడతాయని, ఆటల పోటీలలో మంచి నైపుణ్యాన్ని సంపాదించి ఎన్నో ఉద్యోగ అవకాశాలు పొందవచ్చని, ఆటల యొక్క ప్రాముఖ్యతను తెలిపారు. ఈ సందర్భంగా టగ్ ఆఫర్ వార్, కోకో, కబడ్డీ, స్లో సైకిల్, వాలీబాల్, రన్నింగ్ తదితర ఆటలలో విద్యార్థులు ఉత్సాహంగా పాల్గొన్నారు. ఈ కార్యక్రమంలో ఏడి, పి ఈ టి, ఉపాధ్యాయులు, విద్యార్థులు పాల్గొన్నారు.

జగనన్నే మన తోడు

విశాలాంధ్ర-వెలిగండ్ల : నిరంతరం జగనన్నే మన తోడని రాష్ట్రంలో అన్ని వర్గాల ప్రజలకు ముఖ్యమంత్రి అందిస్తున్న పథకాలతోటి ప్రజలు సంతోషదాయకంగా ఉన్నారని వైఎస్ఆర్సిపి మండల నాయకులు నాగూర్ యాదవ్ అన్నారు. సోమవారం మండలంలోని కొటాలపల్లి గ్రామంలో వైనాట్ జగన్ కార్యక్రమం నిర్వహించారు. ఈ కార్యక్రమంలో సింగిల్ విండో అధ్యక్షులు కాకర్ల వెంకటేశ్వర్లు, మండల కన్వీనర్ గజ్జల వెంకటరెడ్డి నారాయణ వెంకట్రామయ్య సర్పంచ్ తదితరుల పాల్గొన్నారు.

అయ్యప్ప స్వాములకు అన్నదానం

విశాలాంధ్ర-ముండ్లమూరు : మండల కేంద్రమైన ముళ్ళమూరులోని బేతపూడి వారి కులదైవం అయిన నాగారుపమ్మ గుడిలో గ్రామానికి చెందిన బేతపూడి రామారావు వారి ధర్మపత్ని మల్లేశ్వరి ఆధ్వర్యంలో మాల ధరించిన అయ్యప్ప స్వాములకు ఆలయ ప్రాంగణంలో స్వామియే శరణం అయ్యప్ప అంటూ దేవాలయంలో మారుమోగింది. శివ స్వాముల వీరాంజనేయ స్వాముల పాల్గొన్నారు.100 మంది అయ్యప్ప స్వాములకు అన్నదానం చేశారు. గురు స్వామి కంకణాల చలపతి, బోడపాటి శివ లక్ష్మణరావు, గుంటుపల్లి రంగ నాయకులు, పాలడుగు చిరంజీవి, మండలపు గోపాల కృష్ణ, బోడపాటి లక్ష్మణరావు, జమ్ముల నాగేశ్వరరావు, నన్నం రామకృష్ణ, సూర బోయినసుబ్బారావు, దొద్దాలగోపి, వీరపనేని పవన్ కుమార్, పాల్గొన్నారు.